15-01-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - మీరు అర్ధకల్పము ఎవరినైతే భక్తి చేశారో, ఆ తండ్రే స్వయంగా మిమ్ములను చదివిస్తున్నారు, ఈ చదువు ద్వారానే మీరు దేవీ దేవతలుగా అవుతారు "

ప్రశ్న :- యోగబలమనే లిఫ్టు చేయు అద్భుతము ఏది?

జవాబు :- పిల్లలైన మీరు యోగబలమనే లిఫ్టు ద్వారా ఒక్క సెకెండులో పైకి ఎక్కిపోతారు అనగా ఒక్క సెకెండులో జీవన్ముక్తి వారసత్వము మీకు లభిస్తుంది. తాపలు (మెట్లు) దిగేందుకు 5 వేల సంవత్సరాలు పట్టిందని, పైకి ఒక్క సెకండులో ఎక్కుతారని మీకు తెలుసు. ఇదే యోగబలము చేసే అద్భుతము. తండ్రి స్మృతి ద్వారా పాపాలన్నీ సమాప్త మైపోతాయి. ఆత్మ సతోప్రధానమైపోతుంది.

ఓంశాంతి. ఆత్మిక తండ్రి కూర్చొని ఆత్మిక పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. ఆత్మిక తండ్రి మహిమను పిల్లలకు వినిపించారు. వారు జ్ఞానసాగరులు, సత్ చిత్ ఆనంద స్వరూపులు, శాంతి సాగరులు. వారికి విశేషతలు, టైటిల్లు ఇస్తారు. ఇప్పుడు తండ్రి జ్ఞానసాగరుడు. ఈ సమయములోని మనుష్యులందరికి తాము భక్తిసాగరులని తెలుసు. భక్తిలో ఎవరైతే చాలా తీవ్రంగా ఉంటారో వారికి గౌరవము లభిస్తుంది. ఈ సమయంలో కలియుగంలో భక్తి, దుఃఖము ఉన్నాయి. సత్యయుగంలో జ్ఞాన సుఖముంటుంది. అలాగని అక్కడ జ్ఞానముంటుందని కాదు. కనుక ఈ మహిమ ఒక్క తండ్రిది మాత్రమే. పిల్లలకు కూడా మహిమ ఉంది ఎందుకంటే తండ్రి పిల్లలను చదివిస్తున్నారు లేక యాత్ర నేర్పిస్తున్నారు. యాత్రలు రెండు అని తండ్రి అర్థం చేయిస్తున్నారు. భక్తులు తీర్థయాత్రలు చేస్తారు. నలువైపులా తిరుగుతారు. ఎంతకాలము అలా నలువైపులా తిరుగుతారో అంతకాలము వికారాలలోకి వెళ్లరు. సారాయి మొదలైన ఛీ-ఛీ పదార్థాలేవీ తినరు, త్రాగరు. అప్పుడప్పుడు బద్రీనాథ్, అప్పుడప్పుడు కాశీకి వెళ్లి వస్తారు. భగవంతుని భక్తి చేస్తారు. భగవంతుడు ఒక్కరే ఉండాలి కదా. అన్ని వైపులా తిరిగే పని ఉండరాదు కదా. శివబాబా ఉండు తీర్థ స్థానాలు కూడా చుట్టి వస్తారు. అన్నింటికంటే గొప్ప తీర్థస్థానము కాశి అని మహిమ చేయబడింది. దానిని శివపురి అని అంటారు. నలువైపులకు వెళ్తారు. కాని ఎవరి దర్శనానికి వెళ్తారో లేక ఎవరిని భక్తి చేస్తున్నారో, వారి జీవితచరిత్ర, వారి కర్తవ్యము గురించి ఎవ్వరికీ తెలియదు. అందువలన దానిని అంధ శ్రద్ధ అని అంటారు. ఎవరిని పూజిస్తున్నారో, ఎవరికి తల వంచి నమస్కరిస్తున్నారో, వారి జీవితచరిత్ర తెలియకపోవడం గుడ్డినమ్మకమని అంటారు. ఇంట్లో కూడా దేవతల పూజలెన్నో చేస్తారు. మట్టితో గాని, రాయితో గాని దేవతలను తయారు చేసి వారిని చాలా శృంగారిస్తారు. లక్ష్మి జడ చిత్రాన్ని

తయారు చేస్తారనుకోండి. వీరి జీవిత చరిత్ర తెలపండి అని వారిని అడిగితే సత్యయుగపు మహారాణి అని అంటారు. త్రేతా యుగంలో సీత ఉండేది కాని వారెంత సమయము రాజ్య పాలన చేశారో, లక్ష్మీనారాయణుల రాజ్యము ఎప్పటి నుండి ఎప్పటివరకు నడిచిందో ఎవ్వరికీ తెలియదు. మనుష్యులుభక్తిమార్గంలో తీర్థ యాత్రలకువెళ్తారు, ఇవన్నీ భగవంతుని కలుసుకునే ఉపాయాలని, శాస్త్రాలు చదవడం కూడాభగవంతుని కలుసుకునేందుకే అని అంటారు.కాని భగవంతుడు ఎక్కడ ఉన్నారని అడిగితే వారు సర్వవ్యాపి అనిఅంటారు.

చదువు ద్వారా మనము ఈ దేవీ దేవతలుగా అవుతామని ఇప్పుడు మీకు తెలుసు. తండ్రి స్వయంగా వచ్చి చదివిస్తున్నారు. వారిని కలుసుకునేందుకు అర్ధకల్పము భక్తిమార్గము నడుస్తుంది. బాబా పావనంగా చేయండి, మీ పరిచయాన్ని కూడా ఇవ్వండి, మీరెవరో తెలపండి అని అంటారు. బాబా అర్థం చేయిస్తున్నారు - మీరు ఆత్మలు బిందువులు, ఆత్మకు ఇక్కడ శరీరము లభించింది. అందువలన ఇక్కడ కర్మలాచరిస్తుంది. దేవతలు సత్యయుగంలో రాజ్యపాలన చేసి వెళ్లిపోయారు. గాడ్‌ఫాదర్ స్వర్గ స్థాపన చేశారని, మేము అందులో లేమని క్రైస్తవులు భావిస్తారు, భారతదేశంలో స్వర్గముండేదని కూడా అంటారు. వారి బుద్ధి కొంతైనా బాగుంది. భారతీయులే సతోప్రధానంగానూ అవుతారు, మళ్లీ తమోప్రధానంగా కూడా అవుతారు. వారు(ఇతరులు) ఇంత సుఖాన్నీ చూడరు, ఇంత దుఃఖాన్నీ చూడరు. ఇప్పుడు చివర్లో క్రిస్టియన్లు ఎంతో సుఖంగా ఉన్నారు. మొదట వారు నిరుపేదలుగా ఉండేవారు. శ్రమించి డబ్బును సంపాదించడం జరుగుతుంది కదా. మొదట ఏసుక్రీస్తు ఒక్కడే వచ్చాడు. తర్వాత అతని ధర్మము స్థాపనౌతుంది. వృద్ధి అవుతూ ఉంటుంది. ఒకరి నుండి ఇద్దరు, ఇద్దరి నుండి నలుగురు...... ఈ విధంగా వృద్ధి చెందుతూ ఉంటారు. ఇప్పుడు క్రైస్తవ వృక్షము ఎంత వృద్ధి చెందిందో చూడండి. పునాది దేవీదేవతా వంశమే. అది ఇప్పుడు మళ్లీ ఇక్కడ స్థాపనౌతూ ఉంది. మొదట బ్రహ్మ ఒక్కరే. తర్వాత దత్తు చేసుకోబడిన బ్రాహ్మణ సంతానం వృద్ధి చెందుతూ ఉంటుంది. తండ్రి చదివిస్తున్నారు కనుక చాలామంది బ్రాహ్మణులుగా అవుతారు. మొదట ఇతను ఒక్కడే ఉండేవాడు కదా. ఒక్కరి నుండి ఎంత వృద్ధి జరిగింది! ఇంకా ఎంతో వృద్ధి జరుగుతుంది. సూర్యవంశ, చంద్రవంశ దేవతలెంతమంది ఉండినారో అంతమంది తయారవ్వాలి. మొదట తండ్రి ఒక్కరే. వారి ఆత్మ ఉండనే ఉంది. ఆ తండ్రి సంతానమైన మనము ఎంతమంది ఆత్మలున్నాము? ఆత్మలైన మనందరికీ అనాది అయిన తండ్రి ఒక్కరే. మళ్లీ అనాది సృష్టి చక్రము తిరుగుతూ ఉంటుంది. మనుష్యులంతా సదా ఉండరు కదా. ఆత్మలు రకరకాల పాత్రలు అభినయించాలి. ఈ వృక్షానికి మొదట కాండము దేవీదేవతలు. తర్వాత దాని నుండి కొమ్మలు వచ్చాయి. తండ్రి వచ్చి ఏం చేస్తారో పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. వారు చెప్పేది ఆత్మలోనే ధారణ అవుతుంది. తండ్రి కూర్చొని వారు ఎలా

వస్తారో అర్థం చేయిస్తున్నారు. పిల్లలైన మీరంతా పతితులైనప్పుడు నన్ను స్మృతి చేస్తారు. సత్య-త్రేతా యుగాలలో మీరు చాలా సుఖంగా ఉండేవారు. అప్పుడు నన్ను గుర్తు చేసుకునేవారు కాదు. ద్వాపర యుగము తర్వాత దుఃఖము ఎక్కువైనప్పుడు 'ఓ పరమపితా పరమాత్మ బాబా' అని నన్ను పిలిచారు. పిల్లలారా, మీ పిలుపు విన్నాను. మీకు ఏం కావాలి? అని అడుగుతారు. బాబా, మీరు వచ్చి పతితులను పావనంగా చేయండి. మేము చాలా పతితమై దుఃఖములో ఉన్నాము, మీరు వచ్చి మమ్ములను పావనంగా చేయండి, కృప చూపండి, ఆశీర్వదించండి అని పిల్లలు పిలుస్తారు. బాబా మీరు వచ్చి మమ్ములను పావనంగా చేయండి అని నన్ను పిలిచారు. సత్యయుగాన్ని పవిత్రమని అంటారు. ఇది కూడాతండ్రి  కూర్చొని స్వయంగా తెలుపుతున్నారు. డ్రామా ప్లాను అనుసారము సంగమయుగంలో సృష్టి పాతదైనప్పుడు నేను వస్తాను.



సన్యాసులు కూడా రెండు రకాలని మీకు తెలుసు. వారు హఠయోగులు. వారిని రాజయోగులని అనరు. వారిది హద్దు సన్యాసము. ఇల్లు-వాకిలి వదిలి అడవిలో ఉంటారు. గురువులకు శిష్యులుగా అవుతారు. గోపిచంద్ రాజు కథ కూడా ఒకటి వినిపిస్తారు. మీరు ఇల్లు-వాకిలి ఎందుకు వదులుతారు? ఎక్కడికి వెళ్తారు? అని అడుగుతారు. శాస్త్రాలలో చాలా కథలున్నాయి. ఇప్పుడు బి.కెలైన మీరు రాజులకు కూడా జ్ఞానయోగాలను నేర్పిస్తారు. అష్టావక్ర గీత కూడా ఒకటి ఉంది. అందులో రాజుకు వైరాగ్యము కలిగినట్లు చూపిస్తారు. ఎవరైనా తనను పరమాత్మతో కలపమని రాజు అడిగాడు, దండోరా వేయించాడు - ఆ సమయమిదే.  మీరు పోయి రాజులను తండ్రితో  కలిపేందుకు జ్ఞాన మిస్తారు కదా. మీరు ఎలా కలిశారో, అలా ఇతరులను కూడా కలిపేందుకు ప్రయత్నిస్తారు. మిమ్ములను స్వర్గానికి యజమానులుగా  చేస్తాము,ముక్తి, జీవన్ముక్తినిస్తామనిమీరంటారు. శివబాబాను తప్ప ఇతరులెవ్వరినీ స్మృతి చేయవద్దని వారికి చెప్పండి. ప్రారంభములో

మీరు కూడా ఒకరిని ఒకరు చూస్తూ ధ్యానములోకి వెళ్ళేవారు కదా. చాలా ఆశ్చర్యమనిపించేది. వీరిలో తండ్రి ఉండినారు కదా. కనుక వారు చమత్కారము చూపించేవారు. అందరినీ ఆకర్షించేవారు. బాప్‌దాదా ఇరువురు కలిసి ఉండినారు కదా. కబ్రిస్తాన్ (స్మశాన యోగము) చేసేవారు. అందరిని తండ్రి స్మృతిలో శవము వలె పడుకోమని చెప్పేవారు. అప్పుడు అందరూ ధ్యానములోకి వెళ్ళిపోయేవారు. ఇదంతా శివబాబా చేసిన చాతుర్యము. దీనిని ఇంద్రజాలమని అనుకునేవారు. ఇది శివబాబా ఆట. తండ్రి ఇంద్రజాలికుడు, వ్యాపారస్థుడు, రత్నాగరుడు కదా. చాకలి, కంసాలి, వకీలు కూడా వారే. అందరినీ రావణుని జైలు నుండి విడిపిస్తారు. అందరూ వారిని -" ఓ పతితపావనా, దూరదేశంలో ఉండే బాబా....... మీరు వచ్చి మమ్ములను పావనంగా చేయండి" అని పిలుస్తారు. పతిత ప్రపంచంలో పతిత శరీరంలో వచ్చి మమ్ములను పావనంగా చేయండి. ఇప్పుడు మీకు దీని అర్థము కూడా తెలుసు. తండ్రి వచ్చి అర్థం చేయిస్తున్నారు - పిల్లలైన మీరు రావణ రాజ్యంలోకి నన్ను పిలిచారు. నేను పరంధామంలో కూర్చుని ఉండినాను. స్వర్గ స్థాపన చేసేందుకు నన్ను నరకములోకి, రావణుని దేశములోకి, మమ్ములను సుఖధామానికి తీసుకెళ్ళమని పిలిచారు. ఇప్పుడు పిల్లలైన మిమ్ములను తీసుకెళ్తాను కదా. ఇదంతా డ్రామా, నేనిచ్చిన రాజ్యము పూర్తిగా పోయింది మళ్ళీ ద్వాపరయుగము నుండి రావణ రాజ్యము నడుస్తూ ఉంది. పంచవికారాలలో పడిపోయారు. ఆ చిత్రాలు కూడా జగన్నాథ పురములో ఉన్నాయి. మొదటి నెంబరులో ఎవరైతే ఉండినారో వారే 84 జన్మలు తీసుకొని చివరకు వచ్చారు. వారే మళ్ళీ మొదటి నెంబరులోకి వెళ్లాలి. ఇక్కడ బ్రహ్మ కూడా ఉన్నాడు, విష్ణువు కూడా ఉన్నాడు. కాని ఇరువురికి గల సంబంధమేదోప్రపంచంలో ఎవ్వరికీ తెలియదు. బ్రహ్మ సరస్వతులు కూడా మొదట సత్యయుగానికియజమానులుగా అంటే లక్ష్మీ నారాయణులుగా ఉండేవారు. ఇప్పుడు నరకానికి అధిపతులుగా ఉన్నారు. ఇప్పుడు వీరు మళ్ళీ లక్ష్మీనారాయణులుగాఅయ్యేందుకు తపస్సు చేస్తున్నారు. దిల్‌వాడా మందిరంలో మీ స్మృతి చిహ్నాలు పూర్తిగా ఉన్నాయి. తండ్రి కూడా ఇక్కడే వచ్చారు. అందుకే ఆబూ అన్ని తీర్థ స్థానాలలో ముఖ్యమైనది అని వ్రాస్తారు. ఎందుకంటే ఇక్కడకు తండ్రే వచ్చి సర్వ ధర్మాల వారికి సద్గతినిస్తారు. మీరు శాంతిధామము గుండా మళ్ళీ స్వర్గంలోకి వెళ్తారు. మిగిలిన వారంతా శాంతిధామంలోకి వెళ్ళిపోతారు. అవి జడ స్మృతిచిహ్నాలు. ఇక్కడ చైతన్యంగా ఉన్నారు. మీరు చైతన్యంగా అలా అయినప్పుడు ఈ మందిరాలు మొదలైనవన్నీ సమాప్తమైపోతాయి. మళ్ళీ భక్తిమార్గంలో ఈ స్మృతిచిహ్నాలు తయారు చేస్తారు. ఇప్పుడు మీరు స్వర్గ స్థాపన చేస్తున్నారు. స్వర్గము పైన ఉందని మనుష్యులు భావిస్తారు. ఈ భారతదేశమే స్వర్గంగా ఉండేదని, ఇప్పుడు నరకంగా ఉందని మీరు తెలుసుకున్నారు. ఈ చక్రము చూస్తూనే మొత్తం జ్ఞానమంతా గుర్తొస్తుంది.

ద్వాపరయుగం నుండి వేరే వేరే ధర్మాలు వస్తాయి. ఇప్పుడు ఎన్ని ధర్మములున్నాయో చూడండి. ఇది ఇనుపయుగము. ఇప్పుడు మీరు సంగమయుగంలో ఉన్నారు. సత్యయుగంలోకి వెళ్లేందుకు మీరు పురుషార్థము చేస్తారు. కలియుగములో అందరూ రాతిబుద్ధిగలవారుగా ఉన్నారు. సత్యయుగములో అందరూ పారస బుద్ధిగలవారుగా ఉండే వారు. మీరే పారసబుద్ధి గలవారిగా ఉండేవారు, మీరే రాతిబుద్ధిగా అయ్యారు. మళ్లీ పారసబుద్ధిగా అవ్వాలి. ఇప్పుడు తండ్రి అంటున్నారు - మీరు పిలిచినందున నేను వచ్చి మీకు చెప్తున్నాను - కామాన్ని జయిస్తే జగత్‌జీతులుగా అవుతారు. ఇదే ముఖ్యమైన వికారము. సత్యయుగంలో అందరూ నిర్వికారులుగా ఉంటారు. కలియుగంలో అందరూ వికారులే.



తండ్రి అంటున్నారు - పిల్లలూ, ఇప్పుడు నిర్వికారులుగా అవ్వండి. 63 జన్మలు వికారాలకు వశమయ్యారు. ఈ అంతిమ జన్మలో పవిత్రంగా అవ్వండి. ఇప్పుడు అందరూ మరణించవలసిందే. నేను స్వర్గ స్థాపన చేసేందుకు వచ్చాను. కావున ఇప్పుడు నా శ్రీమతమును అనుసరించండి. నేను ఏం చెప్తున్నానో అదే వినండి. ఇప్పుడు మీరు రాతి బుద్ధి గలవారిని పారసబుద్ధి గలవారిగా చేసేందుకు పురుషార్థము చేస్తున్నారు. తాపలు (మెట్లు) పూర్తిగా దిగేది మీరే. మళ్లీ పైకి ఎక్కేది కూడా మీరే. మీరు జిన్ను వలె ఉన్నారు. జిన్ను కథ ఉంది కదా - జిన్ను పని ఇమ్మని అడిగితే, మెట్లు ఎక్కి దిగుతూ ఉండమని రాజు అన్నారు. మెట్లు ఎక్కించి, దింపే పని భగవంతుడెందుకు చేస్తున్నారు? అసలు ఇటు వంటి మెట్లు భగవంతుడెందుకు తయారుచేశారు! అని చాలా మంది మనుష్యులంటారు. తండ్రి అర్థము చేయిస్తున్నారు - ఇది అనాది డ్రామా. మీరు 5 వేల సంవత్సరాలలో 84 జన్మలు తీసుకున్నారు. క్రిందికి దిగేందుకు మీకు 5 వేల సంవత్సరాలు పట్టింది. మళ్లీ ఒక్క సెకెండులో పైకి వెళ్తారు. ఇది మీ యోగబలపు లిఫ్టు. తండ్రి చెప్తున్నారు - స్మృతి చేస్తే

మీ పాపాలు కట్ అయిపోతాయి. తండ్రి వచ్చినప్పుడు మీరు ఒక్క సెకెండులో పైకెక్కి పోతారు. మళ్ళీ క్రిందికి దిగేందుకు 5 వేల సంవత్సరాలు పట్టింది. కళలు తగ్గిపోతూ ఉంటాయి. ఎక్కేందుకైతే లిఫ్టు ఉంది. సెకెండులో జీవన్ముక్తులుగా, సతోప్రధానంగాఅవ్వాలి. తర్వాత నెమ్మది నెమ్మదిగా తమోప్రధానంగా అవుతారు. 5 వేల సంవత్సరాలు పడ్తుంది. మళ్ళీ తమోప్రధానము నుండి ఒక్క జన్మలోనే సతోప్రధానంగా అవ్వాలి. ఇప్పుడు నేను మీకు స్వర్గ చక్రవర్తి పదవినిస్తాను. అందుకుమీరు పవిత్రంగా ఎందుకు అవ్వరు? కాని కామేషు, క్రోధేషు కూడా ఉన్నారు కదా. వికారాలు ఇవ్వని కారణంగా స్త్రీలను కొట్టి బయటకు తరిమేస్తారు, కాలుస్తారు. అబలల పై ఎన్నో అత్యాచారాలు జరుగుతున్నాయి. ఇది కూడా డ్రామాలో నిశ్చయమై ఉంది. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. జగత్తుకు అధిపతులుగా లేక విశ్వచక్రవర్తి పదవిని తీసుకునేందుకు ముఖ్యంగా కామ వికారముపై విజయము పొందాలి. సంపూర్ణ నిర్వికారులుగా తప్పకుండా తయారవ్వాలి.
2. మనకు తండ్రి ఎలా లభించారో, అదే విధంగా అందరినీ తండ్రితో కలిపేందుకు ప్రయత్నించాలి. తండ్రి సత్యమైన పరిచయమునివ్వాలి. సత్య-సత్యమైన యాత్రను నేర్పించాలి.

వరదానము :- " సైలెన్స్ శక్తి ద్వారా ఒక్క సెకండులో ప్రతి సమస్యను పరిష్కరించే ఏకాంతవాసీ భవ "

ఏదైనా కొత్త లేక శక్తిశాలి నూతన ఆవిష్కరణ చేసినప్పుడు భూ గర్భంలో చేస్తారు. ఇక్కడ ఏకాంతవాసులుగా అవ్వడమే భూగర్భము(అండర్‌గ్రౌండ్). కార్యవ్యవహారాలు చేస్తూ, వింటూ, వినిపిస్తూ, ఆదేశములిస్తూ సమయం లభించనప్పుడంతా ఈ దేహ ప్రపంచము, దేహ భావము నుండి అతీతంగా సైలెన్స్‌లోకి వెళ్ళిపోండి. ఈ అభ్యాసము లేక అనుభవము చేసి చేయించే స్టేజి (స్థితి) ప్రతి సమస్యను పరిష్కారం చేస్తుంది. దీని ద్వారా ఒక సెకండులో ఎవరికైనా శాంతి లేక శక్తిని అనుభూతి చేయిస్తారు. ఎవరు మీ ముందుకు వచ్చినా వారు ఈ స్టేజ్‌లో సాక్షాత్కారాన్ని అనుభవం చేస్తారు.

స్లోగన్ :- " వ్యర్థ సంకల్పాలు లేక వికల్పాల నుండి దూరమై ఆత్మిక స్థితిలో ఉండడమే యోగయుక్తులుగా అవ్వడం. "

-: ఓంశాంతి :-

**జనవరి నెలలో విశేష తపస్య కోసం పాయింట్లు**

**బ్రహ్మ బాబా యొక్క 18 అడుగులు**

**15.పవిత్రతా శక్తి ద్వారా సదా విజయులు:**

పవిత్రతా శక్తి ద్వారా సదా విజయులు: బ్రహ్మ బాబా పరివర్తన శక్తి ద్వారా ఎవరి మాటలనైనా , భావాలనైనా పరివర్తన చేసారు. నిందను స్తుతి లోకి , గ్లానిని గాయనం లోకి పరివర్తన చేసారు. అవమానాన్ని స్వాభిమానం లోకి, అపకారాన్ని ఉపకారం లోకి , మాయ యొక్క విఘ్నాలను బాబా లగన్ లో మగ్నం చేయడానికి, సాధనంగా భావించి పరివర్తన చేయడం ద్వారా సదా విజయులుగా అయ్యారు. అలా ఫాలో ఫాదర్ చేయండి. కేవలం స్నేహీ ఆత్మలకు సహయోగులుగా కాదు, నిరాశ చెందిన వారిని కూడా ఆశా నక్షత్రాలుగా చేయండి. అప్పుడు అంటారు అద్భుతం అని. దీనినే ఫాలో ఫాదర్ అంటారు